
www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 12 ఆగస్టు 2024



15 నుంచి పవిత్రోత్సవాలు

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో ఈనెల 15వ తేదీ నుంచి పవిత్రత్సోవాలు వైభవంగా ప్రారంభమై 17వ తేదీతో ముగుస్తాయి. 14న అంకురార్పణంతో ఈ ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్లగానీ తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. ఉత్సవాల్లో భాగంగా మూడు రోజుల పాటు ఆలయంలోని సంపంగి ప్రాకారంలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన ఆభరణాలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. 15న పవిత్రాల ప్రతిష్ట, 16న పవిత్ర సమర్పణ, 17న పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహిస్తారు.

ఆర్జితసేవలు రద్దు

పవిత్రోత్సవాల్లో 14న అంకురార్పణ కారణంగా సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది. అదేవిధంగా, 15న తిరుప్పావడతోపాటు 15 నుండి 17వ తేదీ వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దయ్యాయి.

టీటీడీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ. 21కోట్ల భారీ విరాళం



ప్రజాశక్తి- తిరుమల: పంజాబ్‌లోని ట్రైడెంట్ గ్రూప్‌కు చెందిన రాజిందర్ గుప్తా ఆదివారం టీటీడీ ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.21 కోట్లు విరాళంగా ఇచ్చారు. ఆ మేరకు దాత చెక్కును టిటిడి అదనపు కార్యనిర్వహణాధికారి సి.వెంకయ్య చౌదరికి తిరుమలలోని వారి క్యాంపు కార్యాలయంలో

తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

శ్రీవారి దర్శనానికి 18గంటలు



ప్రజాశక్తి- తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. ఆదివారం శ్రీవారి దర్శనానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. టోకెన్లు లేని భక్తులకు దర్శనానికి దాదాపు 18 గంటల సమయం పడుతోంది. ఇక రూ.300ల ప్రత్యేక దర్శనానికి 5గంటల సమయం పడుతోంది. అదేవిధంగా శనివారం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 31 కంపార్ట్‌మెంట్లలో భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచి చూస్తున్నారు. స్వామి వారిని 73,535 మంది భక్తులు దర్శించుకోగా, అందులో 28,685 మంది భక్తులు తమ తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.65 కోట్లు వచ్చాయని టీటీడీ అధికారులు తెలిపారు.


శ్రీవారిని దర్శించుకున్న

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల శ్రీవారిని ఆదివారం తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేయడంతోపాటు తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకముందు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న భట్టికి అనుకోకుండా మోహన్ బాబు తారసపడ్డారు. వీరిద్దరి కాసేపు ముచ్చటించుకున్నారు.

డీఎస్పీగా విజయశేఖర్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- తిరుమల:



తిరుమల డీఎస్పీగా ఆదివారం కే.విజయ శేఖర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. మీడియాతో విజయశేఖర్ మాట్లాడుతూ తిరుమలలో శాంతిభద్రతలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూసుకుంటానన్నారు. భక్తులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు, వారికి ఏసమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలన్నారు. తనకు తిరుమలలో పనిచేసిన అనుభవం ఉందని అన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో ఎస్సీలకు భూపంపిణీ



ప్రజాశక్తి- బాలాయపల్లి: గత 44 సంవత్సరాలు భూమి లేని ఎస్సీలకు సిపిఎం ఆధ్వర్యంలో భూమి పంపిణీ చేసినట్లు గూడూరు డివిజన్ రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్, జి.రాజగోపాల్, బివి.రమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని కోటంబేడు గ్రామంలో హరిజన, వెనుకబడిన తరగతుల నిరుపేద కుటుంబాలు 70 ఉన్నాయి. వీరికి 1970లో అప్పటి ప్రభుత్వం సర్వే నెంబర్ 168 నుంచి 200 వరకు భూములు ఇచ్చారని అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు 44 సంవత్సరాలు అయినా ఏ ప్రభుత్వమూ వారికి పట్టాలను అందించిన పాపాన పోలేదన్నారు. భూ సమస్యపై ప్రజలు అధికారుల చుట్టూ తిరిగి తమ గోడు విన్నవించుకున్నా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గతంలో వారికి ప్రభుత్వం కేటాయించిన భూమి వారికే చెందుతుందని సిపిఎం నాయకులు వారికి భూమిలో ఎర్రజెండాలు నాటి వారికి అప్పటించారు. నాయకులు బి.నారాయణ, బి.చంద్రయ్య, ఎం.సుబ్బమ్మ, కె.రమేష్, మంగళి రవి, గోపాలయ్య, పి.రత్నయ్య పాల్గొన్నారు.

వయనాడ్ బాధితులను ఆదుకుందాం

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్



ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: కేరళ రాష్ట్రంలోని వయనాడ్ తుఫాను బాధితులకు అండగా నిలవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్ పిలుపునిచ్చారు. ఆదివారం బుచ్చినాయుడు కండ్రిగ మండలం నెలవాయి గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ వందలాది మంది ప్రాణాలు కోల్పోయి నిరాశ్రయులైన వయనాడ్ బాధితులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు విరాళాలు సేకరించడం జరిగిందని తెలిపారు. వసూలైన నగదును రాష్ట్ర కమిటీ ద్వారా కేరళకు పంపిస్తున్నట్లు జనార్ధన్ తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నలుగూరి రమణయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మామిడి ధనుంజయులు, నాయకులు శంకరయ్య, తిరుపాలు, మల్లికార్జున, కేశవులు, వెంకటేశ్వర్లు సుబ్రహ్మణ్యం, కోదండం, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణా కార్యక్రమం

ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థినులకు ఏపీ ఎస్ఎస్డిసి, నాంది ఫౌండేషన్ వారు సంయుక్తంగా నైపుణ్యాల శిక్షణలో భాగంగా ఉద్యోగ అవకాశాలు పొందుటకు ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చక్కటి నైపుణ్యాలను, ఇంటర్వ్యూలకు వెళ్లడానికి కావలసిన కమ్యూనికేషన్ నైపుణ్యాలను విద్యార్థులకు వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమం కళాశాలలో ఈనెల 5 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించారు. శిక్షణ పొందిన విద్యార్థులకు ఆత్మవిశ్వాసం, విజయావకాశాలు పొందుటకు, టైం మేనేజ్మెంట్ వారిలో పెంపొందింపచేయుటకు ట్రైనింగ్ ఎంతో సహాయం చేసిందని తెలిపారు. అలాగే విద్యార్థులకు ఉద్యోగ అన్వేషణలో పోటీతత్వాన్ని పెంచిందన్నారు. నైపుణ్యాల శిక్షణ ఇచ్చిన నాంది ఫౌండేషన్ నిబద్ధతకు, కృషికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.నారాయణమ్మ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ కె.పి పద్మజ, టి. శ్రీనాథ్, శ్రీలక్ష్మీ పాల్గొన్నారు.

వారాంతపు సెలవులతో పెరిగిన ప్రయాణికుల రద్దీ

దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

వారాంతపు సెలవులు రావడంతో తిరుపతికి ప్రయాణికుల రద్దీ పెరిగింది. ఈ నేపథ్యంలో దక్షిణమధ్య రైల్వే తిరుపతి నుంచి ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు కీలక అప్డేట్ ఇచ్చింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలు రూట్ల మధ్య ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. ఈమేరకు వివరాలను వెల్లడించింది. తిరుపతి- కాచిగూడ మధ్య రెండు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు పేర్కొంది. వికారాబాద్ -మచిలీపట్నం, నర్సాపూర్ - సికింద్రాబాద్, హైదరాబాద్ - సంత్రగాచి మధ్య ఈ రైళ్లు సేవలు అందిచనున్నాయి. కాచిగూడ- తిరుపతి (07653) దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైలును నడపనుంది. ఆగస్టు 14, 16న రాత్రి 22.30 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 10.25 గంటలకు తిరుపతికి చేరుకుంటుంది. ఇక తిరుపతి- కాచిగూడ (07654) మధ్య కూడా స్పెషల్ ట్రైన్ అందుబాటులో ఉంటుంది. ఆగస్టు 15, 17న రాత్రి 07.50 గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 09.30 గంటలకు కాచిగూడ చేరుకోనుంది. ఈ ప్రత్యేక రైళ్లు ఉమానగర్, షాద్నగర్, జడ్చర్ల, మహబూబ్నగర్, వనపర్తి రోడ్, గద్వాల్, కర్నూలు సిటీ, డోన్, గుత్తి, యర్రగుంట్ల, కడప, రేణిగుంట స్టేషన్లలో ఆగుతాయని అధికారులు ప్రకటించారు.

క్రమశిక్షణ, నాణ్యమైన విద్యను అందించడంలో


ఎంబియూ అగ్రగామి

- తెలంగాణా డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క
- పట్టుదల, కార్యదీక్షతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: డాక్టర్ ఎం.మోహన్ బాబు



ప్రజాశక్తి- రామచంద్రపురం (చంద్రగిరి):

విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్యను అందించడంలో మోహన్ బాబు విశ్వవిద్యాలయం అగ్రగామిగా ఉండడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఏ రంగంపేట సాయినగర్‌లోని మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో మొదట స్నాతకోత్సవ, శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగ్ కాలేజ్ 13వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఛాన్స్‌లర్ డాక్టర్ ఎం.మోహన్ బాబు, సినీ నటుడు మంచు విష్ణు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విక్రమార్క మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల కార్యదీక్షతతో ఉన్నత శిఖరాలకు ఎదిగాలని అన్నారు. స్థాయిని, హోదాను పక్కన పెట్టి పదిమందికి పయోగపడేలా జీవితాన్ని మలుచుకోవాలని సూచించారు. ఎంబియూ ఛాన్సర్ డాక్టర్ మంచు మోహన్ బాబు సినీ, విద్యారంగంలో కూడా నైపుణ్యాన్ని సాధించి అగ్రస్థానాన్ని సాధించడం గొప్ప విషయం అన్నారు. సేవా దృక్పథంతో పేద విద్యార్థులకు 25శాతం సీట్లు కేటాయించి విద్యనందించడం అభినందనీయమన్నారు. ఎంబియూ చాలా విశాలమైన మానస సరోవరం లాగా చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం ఉందన్నారు. నేటి ప్రపంచంలో ఎదుటి వ్యక్తులను ఓడించడం కన్నా వారి మనసును గెలిచి అద్భుత విజయాలను సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మోహన్ బాబు మాట్లాడుతూ 32 సంవత్సరాల కృషి ఫలితమే నేడు శ్రీ విద్యానికేతన్ విద్యాసంస్థలు యూనివర్సిటీ స్థాయికి చేరుకున్నాయని పేర్కొన్నారు. తన గురువు గారైన దాసరి నారాయణరావు ఆశీస్సులతోనే ఈ స్థాయికి ఎదిగానని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులు ఎంబియూ, శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగ్ కాలేజీలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్, గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన పట్టభద్రులకు డిగ్రీ పట్టాలను పంపిణీ చేసి అభినందనలు తెలియజేశారు. భట్టి విక్రమార్కను దుశ్యాలువ పుష్ప హారాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపకాలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సెలర్ మంచు విష్ణు, ఉపకులపతి నాగరాజ రామారావు, రిజిస్టర్ సారధి, డీన్లు, ఆచార్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పట్టభద్రులకు డిగ్రీ పట్టాలను పంపిణీ చేస్తున్న భట్టి విక్రమార్క, మోహన్‌బాబు, విష్ణు

ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

ఇంటర్వ్యూ

- వాహనదారులు నూతన చట్టాలు, నిబంధనలు పాటించాలి
- జిల్లా రవాణా శాఖ అధికారి ఆది నారాయణ

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం):

ప్రజాశక్తి: నూతన వాహన చట్టాలపై ప్రజలకు ఏ విధమైన అవగాహన కల్పిస్తున్నారు?

జిల్లా రవాణాశాఖాధికారి: గతంలో ఉన్న వాహన చట్టాలను కేంద్రప్రభుత్వం పలు సవరణలు చేసిన విషయం అందరికీ తెలుసు. మారిన నూతన వాహనాల చట్టంలో నిబంధనలు కఠినతరం చేశారు. ఈ మేరకు వాహనదారులు విధిగా నిబంధనలు పాటించకపోతే జరిమానాలు తప్పవు డ్రైవింగ్ స్కూల్స్ వారికి నిబంధనలు ప్రత్యేక డ్రైవ్ ద్వారా తెలుపుతున్నాం. వాహన తనిఖీల సమయంలో వాహనదారులకు నిబంధనలు వివరించి పాటించాలని ఆదేశిస్తున్నాం.

ప్రజాశక్తి: డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు..?

జిల్లా రవాణాశాఖాధికారి: గతంలో వాహన తనిఖీలు నిర్వహించే సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పట్టుబడితే సాధారణ జరిమానాలు ఉండేవి.. అయితే మారిన నూతన వాహనచట్టం ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవల్‌లో పట్టుబడితే రూ.2 వేలు జరిమానా, 6 నెలల జైలు శిక్షపడే అవకాశం ఉంది. ఒక్కోసారి జరిమానాతో పాటుగా జైలు శిక్ష రెండూ పడే అవకాశం ఉంది.



ప్రజాశక్తి: డ్రైవింగ్ లైసెన్సుల జారీ ప్రకియలో మార్పులు వచ్చాయా..?

జిల్లా రవాణాశాఖాధికారి: కొత్తగా వచ్చిన వాహన చట్టం ప్రకారం ఆర్టీఓ పరీక్ష లేకుండా డ్రైవింగ్ నేర్చుకొనడానికి వెళ్లే వారు ఆయా డ్రైవింగ్ స్కూల్స్ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ధృవపత్రాలు కలిగి ఉంటే అక్కడే డ్రైవింగ్ టెస్ట్ చేసి లైసెన్సు పొందవచ్చు. ఒకవేళ ఆ డ్రైవింగ్ స్కూల్‌కు కేంద్రం నుండి ధృవీకరణ పత్రం లేకుంటే అప్పుడు రవాణాశాఖ కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. లైసెన్సు లేకుండా వాహనం నడిపి పట్టుబడితే రూ.2వేలు జరిమానా విధించబడుతుంది. మైనర్ అయితే రూ.25వేల రూపాయలతో పాటుగా వాహనం రిజిస్ట్రేషన్ రద్దు, మైనర్‌కు చెందిన తల్లిదండ్రులకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది.

ప్రజాశక్తి: విద్యాసంస్థల వాహనాలపై విధిగా తనిఖీలు చేస్తున్నారా?

జిల్లా రవాణాశాఖాధికారి: విద్యాసంస్థలకు చెందిన వాహనాలు తప్పనిసరిగా విధిగా ఎఫ్‌సి, వాహన ఫిట్నెస్ కలిగి ఉండాలి. రవాణాశాఖ ఆధ్వర్యంలో అప్పుడప్పుడు విద్యాసంస్థలకు చెందిన వాహనాలను తనిఖీలు చుస్తున్నాం. ఏవైనా రికార్డులు లేకపోతే భారీ మొత్తంలో జరిమానాలు విధించి, తిరిగి పునరావృత్తం కాకుండా హెచ్చరిస్తాం.

ప్రజాశక్తి: రవాణాశాఖలో సాంకేతికత వినియోగం ఏ మేరకు సాగుతోంది?

జిల్లా రవాణాశాఖాధికారి: రవాణాశాఖలో సాంకేతికతతో అనేక మార్పులను తీసుకోచ్చాం. సాంకేతికత వలన ట్రాఫిక్ నేరస్థులను సమర్థవంతంగా ట్రాక్ చేయడం సులభతరమైంది. డిజిటల్ ఇండియాలో భాగంగా అన్ని ప్రభుత్వశాఖల్లో మార్పులు వచ్చాయి. రవాణాశాఖలో లర్నర్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, వాహన పర్మింట్లు అన్నింటిని ఆన్‌లైన్ సేవల్లోకి తీసుకరావడం జరిగింది. వినియోగదారుడుకి సులభతరంగా సేవలు అందుబాటులో ఉన్నాయి.

వాకర్స్‌కు ఆటల పోటీలు

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: తిరుపతి కరకంబాడీ రోడ్డులోని వినాయకసాగర్‌లో గల వాకర్స్‌కు వినాయకసాగర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడల, ఆటల పోటీలు పురుషులకు, స్త్రీలకు విడివిడిగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ విచ్చేసారు. ఎమ్మెల్యే ఆరణి చేతుల మీదుగా క్రీడా, ఆటలా పోటీలను పచ్చజెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిరోజు నడకతో తన దినచర్యను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వాకర్స్‌కు ఆటల, క్రీడల పోటీలు వాకర్స్ అసోసియేషన్ ద్వారా నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. పోటీలలో గెలిచిన వారికి ఆగష్టు 15న బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్, కార్యదర్శి బాలాజీ నాయుడు, కోశాధికారి శివారెడ్డి, కృష్ణంరాజు, టిడిపి నాయకులు రత్నం, వెంకట్ రాయులు, యోగ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



క్రీడాపోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

హెల్పింగ్ హ్యాండ్స్ పురస్కారాలు



పురస్కారాలు అందుకున్న వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులు

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం): ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వివిధ రంగాలకు చెందిన పది మందికి తెలంగాణలోని అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ పురస్కారాలు ప్రకటించింది. స్వాతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకుని శనివారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో వీరికి అల్లూరి సీతారామరాజు, రాజీవ్ గాంధీ, ఎన్టీఆర్, మదర్ థెరిసా తదితర మహనీయుల పేరిట పురస్కారాల ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పీలేరుకు చెందిన అంతర్జాతీయ బహుభాషా నాటక రంగ కళాకారుడు ఖాదర్ బాష షేక్, తిరుపతికి చెందిన చిత్రకారిణి బత్తుల అర్చన, స్క్రిప్ట్ రైటర్ షేక్ గౌస్ బాష, పద్య కవి జలకనూరి మురళీధర్ రాజు, ఏఎస్ఐ దిగళ ప్రసాద్ రాజు, సిందరి సత్యనారాయణ, మాస్ కమ్యూనికేటర్, ఫైన్ ఆర్ట్స్ కమ్యూనికేటర్ డాక్టర్ తుంగ యోగేష్ బాబు, ఆంగ్ల భాష బోధకురాలు కె.విజిత యోగేష్, యాదమర్రి పిహెచ్‌సి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఏ.లక్ష్మీ నారాయణ, వై.షామీర్ తదితరులకు తెలంగాణ బిసి కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్, మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, సినీ ప్రముఖుడు దైవజ్ఞ శర్మ, అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ చైర్ పర్సన్ డాక్టర్ సరోజినమ్మ తదితరులు పురస్కారాలు అందజేసి ఘనంగా సత్కరించారు.

లక్ష్మికి డాక్టరేట్ ప్రదానం



ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ పరిశోధన విద్యార్థిని పి.లక్ష్మికి డాక్టరేట్ ప్రదానం చేశారు. విశ్వవిద్యాలయం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ ఆచార్యులు ప్రొఫెసర్ బి.రమ్య కుబేర్ మార్గదర్శకత్వంలో 'క్లినికల్ ఫార్మసిస్ట్ ఇంటర్వెన్షన్ ఆన్ మెడికేషన్ కంప్లియన్సు అండ్ హెల్త్ లిటరసీ అమొంగ్ జీరియాట్రిక్ పేషెంట్స్ ఇన్ టెర్షరీయరీ కేర్ టీచింగ్ హాస్పిటల్ – ప్రోస్పెక్టీవ్ రాండోమైసెడ్ కంట్రోల్డ్ అండ్ ఇంటర్వెన్షనల్ స్టడీ' అనే అంశంపై ఆమెకు డాక్టర్ లభించిందని వర్సిటీ ఎగ్జామినేషన్ డీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా లక్ష్మికి డాక్టరేట్ లభించడంపై రీసెర్చ్ సూపర్వైజర్, విద్యావిభాగం ఆచార్యులు, విద్యార్థులు ఆమెకు అభినందనలు తెలిపారు.

అమ్మవారి సేవలో మేయర్ శిరీష దంపతులు



ప్రజాశక్తి- తిరుపతిటౌన్: తిరుచానూరు పద్మావతి అమ్మవారిని నగర మేయర్ డాక్టర్ శిరీష దంపతులు ఆదివారం ఉదయం దర్శించుకున్నారు. మేయర్ డాక్టర్ శిరీష ఆమె భర్త వైష్ణవి హాస్పిటల్ అధినేత డాక్టర్ మునిశేఖర్‌లకు ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

షేక్ టి.నజ్మా సంజీద్‌కి డాక్టరేట్



ప్రజాశక్తి- క్యాంపస్: శ్రీపద్మావతి మహిళ యూనివర్శిటీ హోం సైన్స్ విభాగ పరిశోధకురాలు షేక్ టి.నజ్మా సంజీద్ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆమె లోన్లీనెస్, సోషియల్ ఐసోలేషన్ అండ్ క్వాలిటీ ఆఫ్ లైఫ్ అమాంగ్ ఎల్డర్లీ అంశంపై రిడైర్డ్ ప్రొఫెసర్ ఇ.మంజువాణి పర్యవేక్షణలో పరిశోధన పూర్తిచేసినట్లు పీఆర్వో డాక్టర్ ఎన్.రజనీ తెలిపారు. షేక్ టి.నజ్మా సంజీద్‌ను అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

సిరామిక్ యూత్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు రెండవ పట్టణ పరిధిలోని సిరామిక్ రోడ్డులో వెలసి యున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం సిరామిక్ యూత్ ట్రస్ట్ 5వ వార్షికోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు రోగులకు బ్రెడ్ జ్యూస్ పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ గిరిజా, సిరామిక్ యూత్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ సిరామిక్ యూత్ ట్రస్ట్ సేవలు అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది మహబూబి, సూపర్వైజర్ హైమావతి, జోష్న, సుప్రియ, సిరామిక్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలివ్వొద్దు: ఎస్ఐ

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇచ్చి ప్రోత్సహించవద్దని ఎస్ఐ వెంకట నరసింహులు సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మైనర్లకు బైకులు ఇచ్చి ప్రోత్సహిస్తే తల్లిదండ్రులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. లైసెన్సు, వాహన రికార్డులు లేకుండా రోడ్డుపై వాహనాలు నడిపితే చర్యలు కఠినంగా ఉంటాయని తెలిపారు. తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చూసుకోవాలని సూచించారు.

ఘనంగా పోలేరమ్మ జాతర

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఆదివారం పోలేరమ్మ జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి విశేషంగా పూజలు చేపట్టి పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు కల్పించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు చంద్ర వర్ధన్, శివ, మణి, సందీప్, సుధాకర్, వెంకటకృష్ణ, ధనుంజయులు, శాంతారావు, వినయ్ పాల్గొన్నారు.

జలకంఠేశ్వరుని సేవలో ఎమ్మెల్యే



ప్రజాశక్తి-పిచ్చాటూరు: మండలంలోని జలకంఠేశ్వరస్వామిని ఆదివారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దర్శించుకున్నారు. ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులు, కూటమి నాయకులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం ఛైర్మన్ చక్రపాణి రెడ్డి, నాయకులు ఇలంగోవన్ రెడ్డి, పద్మనాభ రాజు, రఘు, రామకృష్ణం రాజు, నాయకులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని మాధవనాయుడు ఇంట జరిగిన మునీశ్వం స్వామి పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఆదిమూలం, వెంకటగిరి ఎమ్మెల్యే రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రయోజనాలు అందించాలి: సీఐటీయూ



ప్రజాశక్తి-సూళ్లూరుపేట: ప్రభుత్వ పరంగా భవన నిర్మాణ కార్మికులకు అందించాల్సిన ప్రయోజనాలను అందించాలని సీఐటీయూ కార్యదర్శి లక్ష్మయ్య కోరారు. ఆదివారం మండలంలోని ఉల్లాపడక గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం జరిగింది. కార్యక్రమంలో కార్మికుల గుర్తింపు కార్డులు పునరుద్ధరణ, కొత్త సభ్యుల చేరిక వంటి అంశాలపై చర్చించారు. కార్మికులకు కల్పించాల్సిన సదుపాయాలు, అందించాల్సిన ప్రయోజనాలను గత ప్రభుత్వం ఇవ్వలేదని ప్రస్తుత ప్రభుత్వం చొరవ తీసుకొని అందించాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు కె.సాంబశివయ్య, కో-ఆర్డినేటర్స్ నాగరాజ, సుబ్బారావు, సభ్యులు మధు, నాగరాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పట్టణంలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి పరిశీలించారు. డ్రైనేజీలో మురుగు నిల్వలు, చెత్త చెదారం తొలగించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. పట్టణంలో పలుచోట్ల జరుగుతున్న పనులను ఆయన ఆదివారం పర్యవేక్షించారు. వర్షపు నీటి నిల్వ, మురుగు తొలగింపు చర్యలు వేగవంతంగా చేపడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం అన్న క్యాంటీన్ పనులను ఆయన తనిఖీ చేశారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన నాయుడు, నాయకులు గాలి జీవరత్నం నాయుడు, ధనపాల్, భవాని, కేశవాచారి తదితరులు పాల్గొన్నారు.



డ్రైనేజీ కాలువలో మట్టి తొలగింపు పనులు పరిశీలిస్తున్న కమిషనర్

'ప్రభుత్వం అందించే రుణాల ద్వారా అభివృద్ధి చెందాలి'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: ఏపీ యానాది సంఘం - పరివర్తన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఆదివారం మండలంలోని ఎర్రగుడిపాడు, గంగలపూడి, ఈశ్వరయ్య ఎస్టీ కాలనీలలో యానాదులు సంచార తెలుగు జాతుల సర్వే సమాచార అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ యానాది సంఘం అధ్యక్షులు చందమామల కోటయ్య, పరివర్తన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పల్లం అమర్నాథ్ సంయుక్తంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకబడిన తరగతుల వారి కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వం అందించే రుణాల ద్వారా చిన్నచిన్న వ్యాపారాలు చేసి అభివృద్ధి చెందాలని వివరించారు. అంగన్వాడీ కేంద్రాలు అందుబాటులో లేని ఎస్టీ కాలనీలో అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పరివర్తన స్వచ్ఛంద సంస్థ వాలంటీర్లు ఉష, గౌరీ, రమణ, చెంచమ్మ తదితరులు పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీ చేపడుతున్న స్వచ్ఛంద సంస్థ నాయకులు

అంబేద్కర్ విగ్రహంపై దాడి హేయం

- పుత్తూరు మున్సిపల్ ఛైర్మన్ హరి

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: విజయవాడ నగరంలోని అంబేద్కర్ మహా శిల్పంపై టీడీపీ మూకలు దాడి చేయడం హేయమైన చర్య అని పుత్తూరు మున్సిపల్ ఛైర్మన్ హరి అన్నారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ సర్కిల్లోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి క్యాండిల్తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడికి పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గురువారం రాత్రి కుట్రపూరితంగా అంబేద్కర్ మహాశిల్పం చుట్టూరా విద్యుత్ సరఫరా నిలిపివేయించి, సిబ్బందిని బయటకు తరలించి అంబేద్కర్ విగ్రహంపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. తెలుగుదేశం మూకలు భీంరావ్ అంబేద్కర్ విగ్రహాన్ని లక్ష్యంగా చేసుకుని దాడికి తెగబడ్డాయని ఆరోపించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన కొందరు అధికారులు, పోలీసుల సమక్షంలో ఈ సామాజిక న్యాయ మహాశిల్పాన్ని ధ్వంసం చేసేందుకు బరితెగించారని ఆరోపించారు.



నిరసన తెలుపుతున్న నాయకులు

నవంబర్లో శతాబ్ది ఉత్సవాలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): అఖిల భారత యాదవ మహాసభ శతాబ్ది ఉత్సవాల నిర్వహణకు తిరుపతి వేదికగా జాతీయ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్.మహేశ్వరి తెలిపారు. ఆదివారం ప్రెస్క్లబ్లో ఆమె మాట్లాడారు. మహాసభ 1922-24లో ప్రారంభించి 100 సంవత్సరాలు అవుతున్నందున శతాబ్ది ఉత్సవాల నిర్వహణ కమిటీ ఛైర్మన్గా జి.నరసింహ యాదవ్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలను నవంబర్లో నిర్వహిస్తామని, సీఎం చంద్రబాబును ఆహ్వానిస్తామన్నారు. సమావేశంలో నాగ మల్లేశ్వరి, శేషాచల యాదవ్, లక్ష్మీ ప్రసాద్, నారాయణస్వామి, దత్తాత్రేయ, శివ పాల్గొన్నారు.

కమ్మ సేవా సంఘం కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలో కమ్మ సేవా కమిటీ ఎన్నికను ఆదివారం నిర్వహించారు. ముందుగా సంఘం సభ్యులు సమావేశం నిర్వహించి పలు అంశాలను చర్చించారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా గాలి చెన్నకేశవ నాయుడు, ఉపాధ్యక్షులుగా వెరుకూరి మునిచంద్ర నాయుడు, జనరల్ సెక్రెటరీగా గణపతి మధు నాయుడు, సెక్రటరీలుగా కందేరి వెంకటేష్ నాయుడు, ప్రసాద్, వేలూరు ప్రసాద్ నాయుడులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కన్నయ్య నాయుడు, గోపి నాయుడు, మధు నాయుడు, దయానాయుడు, చంద్రబాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నరసింహస్వామి సేవలో రోజా



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: నారాయణవనం మండలం సింగిరికోనలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ నరసింహస్వామి ఆలయాన్ని మాజీ మంత్రి ఆర్.కె. రోజా ఆదివారం సందర్శించారు. ఆలయంలో విశేషపూజలు నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం మాజీ మంత్రికి ఆలయ పండితులు స్వామివారి చిత్రపటాలను అందించి శాలువతో సత్కరించారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నింద్ర మండలం, సదాశివపురంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం నిర్వహించిన ఈ శిబిరంలో 130మంది వైద్య పరీక్షలు చేసినట్లు అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కోనేటి రవిరాజు తెలిపారు. కంటి, గుండె, ఎముకలు, దంతం, బిపి, షుగర్ వంటి సమస్యలున్న వారికి పరీక్షలు చేశారు. శిబిరంలో తిరుపతి మాధవి రెమిడీ హాస్పిటల్, డాక్టర్ ఎం.ఎం.కుమార్, డాక్టర్ ప్రవల్లిక, డాక్టర్ హరినాథ్, వాసన్ ఐ కేర్ హాస్పిటల్ డాక్టర్ అలోక్ కుమార్లు వైద్య సేవలందించారు. వీఆర్వో వెంకటేష్ టెక్నీషియన్ వనజ సర్పంచ్ జయమ్మ, అసోసియేషన్ అధ్యక్షులు బాబు, కార్యదర్శి రామ్మోహన్ వర్మ, సభ్యులు బాబు లీలావతి, అభిషేక్, వినోద్, వెంకటేష్ పాల్గొన్నారు.

కార్మికుల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గూడూరు టౌన్: పట్టణంలోని శ్రీ బాలాజీ లెమన్ మార్కెట్లో ముఠా కార్మికుల కోసం నూతనంగా నిర్మించిన విశ్రాంతి భవనంను ఆదివారం ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ లెమన్ మార్కెట్లో ముఠా కార్మికులు విశ్రాంతి తీసుకొనేందుకు రూ.14లక్షలతో విశ్రాంతి గదిని ఏర్పాటు చేయటం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ అధ్యక్షులు సిద్దారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీహరి నాయుడు, కార్యదర్శి రామా నాయుడు, కోశాధికారి పెంచలయ్య, లక్ష్మీ నారాయణ, వెంకటేశ్వర్లు రాజు, శ్రీనివాసరావు, చెంచురామయ్య, ఇశ్రాయేలు కుమార్, మస్తాన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ ఛానెల్ ప్రారంభం

పట్టణంలోని బాలాజీ నగర్లో ప్రగతి న్యూస్ ఛానల్ని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ ద్వారా నిరంతరం ప్రజలకు సేవలు అందించి ప్రజాసేవలో ఎప్పుడు ముందుండే ఈ సంస్థ న్యూస్ ఛానల్ని ప్రారంభించి ప్రజలకు ఆహ్లాదకరమైన విందు వినోదం వంటి కార్యక్రమాలతో ముందుకు రావడం సంతోషకరమని తెలిపారు. న్యూస్ ఛానల్ ఎం.డి కడివేటి చంద్రశేఖర్ని అభినందించారు. డాక్టర్ రోహిణి, డాక్టర్ తనూజ, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు నిధుల మంజూరుపై హర్షం



సమావేశంలో మాట్లాడుతున్న కిరణ్ రాయల్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ప్రతి పంచాయతీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిధులు మంజూరు చేయించడంపై తిరుపతి జనసేన ఇన్ఛార్జ్ కిరణ్ రాయల్ హర్షం చేశారు. ఆదివారం తిరుపతి ప్రెసక్లబ్లో ఆయన మాట్లాడారు. గతంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు మంజూరయ్యే నిధులు పక్కాదారి పట్టేవన్నారు. ఇప్పుడు మంజూరైన నిధులతో ఘనంగా నిర్వహించడానికి వీలౌతుందన్నారు. గతంలో పవన్ కళ్యాణ్ను మూడు పెళ్ళిళ్ళు చేసుకున్నారని హేళన చేశారని, ఇప్పుడు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్పై సోషల్ మీడియా వేదికగా పోస్టులు చక్కర్లు కొడుతున్నాయని, ఇదీ కర్మ సిద్ధాంతం అని కిరణ్ రాయల్ అన్నారు. సమావేశంలో ఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంధకారంలో పల్లె వీధులు

ప్రజాశక్తి-సత్యవేడు: సత్యవేడు మండలంలోని ఆంబాకం పంచాయతీకి చెందిన పేరడం గ్రామ ఎస్టీ కాలనీలోని వీధి దీపాలు గత నాలుగు నెలలుగా వెలగక అంధకారంలో ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆ వీధిలోని గిరిజనులు తెలిపారు. ఈ విషయంగా పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని అక్కడి వాసులు అంటున్నారు. వీధి దీపాలు వెలగక రాత్రిల్లో ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు. రాత్రైతే బిక్కుబిక్కుమంటూ జీవనం సాగించాల్సి వస్తోందని గ్రామస్తులు చెబుతున్నారు. చీకట్లో ఇబ్బందులెదుర్కొంటున్న విషయంగా అధికారుల దృష్టిలో ఉన్నా ఏమాత్రం చర్యలు లేకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తమ గ్రామాల్లో వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.





కాలువపై అక్రమ నిర్మాణాల కూల్చివేత

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీ కేబీఆర్ నగర్లో కాలువ స్థలంపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేశారు. గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు కేబీఆర్ నగర్లో నీరు చేరి బయటకు పోకుండా నిలిచిపోవడంతో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అధికారులతో కలిసి కేబీఆర్ నగర్లో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేబీఆర్ నగర్లో నీరు నిలిచిపోవడానికి సమస్యకు కారణాలను అన్వేషించి శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. కాలువలపై అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే అధికారులు నిమ్మకుండిపోవడం, అటుగా నిర్మాణమైన వాటికి విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికంగా తాగునీటికి సైతం ఇబ్బంది పడుతున్నామని ప్రజలు చెప్పడంతో, కేబిఆర్ నగర్లో నివసించే ప్రజలకు ఆర్వో ప్లాంట్ మంజూరు చేయిస్తానన్నారు. ప్రధాన మార్గం నడవడానికి సైతం వీలు లేకుండా ఉండడాన్ని గమనించిన ఎమ్మెల్యే వెంటనే గ్రావెల్ రోడ్డు వేసి స్థానికులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ భాగ్యలక్ష్మి, ఎంపీడీవో రమేష్, టిడిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి, గోపీనాథ్, పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి మురళి, ఎలక్ట్రికల్ ఏఈ హరికృష్ణ, వీఆర్వోలు భూపతి ఆచారి, సుమన్, పంచాయతీ నాయకులు గోవిందరాజులు, చెన్నరాయప్ప, లంకిపల్లి ఢిల్లీబాబు, రమేష్, సుధాకర్, పట్టాభి, కృష్ణయ్య, జనార్ధన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పులివర్తి నాని

కొత్తసార్లు.. కొలువుదీరారు.!



డీఎస్పీ రమణకుమార్

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు డీఎస్పీగా రమణకుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో ఆయన గూడూరు డివిజన్కు నియమితులైయ్యారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. విజిబుల్ పోలీసింగ్కి ప్రాధాన్యత ఉంటుందన్నారు.

పట్టణ సీఐగా శేఖర్ బాబు బాధ్యతలు



గూడూరు ఒకటవ పట్టణ సీఐగా శేఖర్ బాబు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన గుంటూరు వీఆర్ నుంచి గూడూరు ఒకటవ పట్టణ సీఐగా బదిలీపై వచ్చారు. ఈయన గతంలో గూడూరు పట్టణ ఎస్ఐ, చిల్లకూరు, ఓజిలి ప్రాంతాల్లో ఎస్ఐగా విధులు నిర్వహించారు.

సత్యవేడు సీఐగా మురళి నాయుడు బాధ్యతలు



ప్రజాశక్తి - సత్యవేడు: సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్గా ఎం.మురళి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి పిటిసిలో ఉన్న ఆయన ఇటీవల సాధారణ బదిలీల్లో భాగంగా సత్యవేడుకు వచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐకి పలువురు సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

రేణిగుంట సీఐకి పలువురి అభినందనలు

ప్రజాశక్తి-రేణిగుంట: రేణిగుంట అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కే.శరత్ చంద్రను ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు జూలియన్ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. దుశ్శాలువతో సత్కరించారు. సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమాల గురించి సిఐకి జూలియన్ రాజు వివరించారు.



షూటింగ్ బాల్ విజేతలుగా గురుకులం విద్యార్థులు

ప్రజాశక్తి-రామకుప్పం:

అంబేద్కర్ గురుకులం విద్యార్థులు షూటింగ్ బాల్ పోటీల్లో పల్నాడు జిల్లా విద్యార్థులతో పోటీపడ్డారు. ఆదివారం వి.కోట మండలంలోని జెడ్పీ హైస్కూల్లో షూటింగ్ బాల్ ఛాంపియన్షిప్ చివరి పోటీలు నిర్వహించారు. దీంతో పల్నాడు జిల్లా విద్యార్థులతో రామకుప్పం గురుకులం విద్యార్థులు 6మంది పాల్గొని విజయం సాధించారని ప్రిన్సిపాల్ రాజేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ నాయక్, అజిత్ నాయక్, అమర్నాథ్ రెడ్డి, శేషాద్రి, చరణ్, దినేష్లను షూటింగ్ బాల్ కోచ్ జాబీర్, పిటి ప్రతాప్ విద్యార్థులను అభినందించారు.

టిడిపి జెండా ఆవిష్కరణ



ప్రజాశక్తి-రామకుప్పం: మండలంలోని పలు గ్రామాల్లో టిడిపి జండాలను పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొని ఆవిష్కరించారు. ఆదివారం మండల కేంద్రం, బందార్లపల్లి, ఉన్సిగాని పల్లి, గౌరివిమాకులపల్లి, గిడ్డపల్లి, కెంపసముద్రం, తదితర గ్రామాల్లో దివంగత నేత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సార్వత్రిక ఎన్నికల కోడ్ సమయంలో అధికారులు పార్టీల జెండాలు తొలగించడంతో నియోజకవర్గ నేతల ఆదేశాలతో పార్టీ జెండాలను ఆవిష్కరించడం జరిగిందని నేతలు వివరించారు. ప్రతి గ్రామాన టిడిపి పార్టీ జెండాను ఎగురవేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆనంద రెడ్డి, నరసింహులు, మునస్వామి, నందా రెడ్డి, రామకృష్ణప్ప, ముని రెడ్డి, విజయకుమార్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, అక్బర్ సాబ్, టీవీ రవి, నియాజ్, సుబ్రి తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి:

మండలంలోని జెడ్పీ ఉన్నత బాలుర పాఠశాలలో ఆదివారం చెన్నై శంకర్ నేత్రాలయ, మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో సుమారు 40మంది వైద్య పరీక్షలు చేయగా 28మందికి శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పూర్తి ఉచితంగా వారికి శస్త్ర చికిత్సలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ శ్రీనివాసులు, రమణ చంద్ర, చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో

ఎస్సీ, ఎస్టీ హక్కులకు తీవ్ర అన్యాయం

- రిటైర్డ్ ఎస్పీ, టీడీపీ నాయకులు చిన్నస్వామి

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: వైసిపి పాలనలో ఎస్సీ, ఎస్టీల హక్కులను కాలరాసి వారికి తీవ్ర అన్యాయం చేసింది మాజీ సీఎం జగన్ రెడ్డేనని రిటైర్డ్ ఎస్పీ పి.చిన్నస్వామి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులకు ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. భారత రాజ్యాంగాన్ని పక్కనపెట్టి, రాజారెడ్డి రాజ్యాంగాన్ని రాష్ట్రంలో అమలుపరిచిన జగన్ రెడ్డేనని విమర్శించారు. ఏపీలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు రాజకీయ లబ్ధి కోసం వైసీపీ చేసిందేన్నారు. కోనసీమ అంబేద్కర్ జిల్లా పేరుతో జగన్ కుట్రలు చేసి చిచ్చు పెట్టారని, అంబేద్కర్ విదేశీ విద్యా పేరును తొలగించి జగన్ పేరు ఎందుకు పెట్టారని 27సంక్షేమ పథకాలను రద్దు చేసి దళిత సంక్షేమాన్ని అడ్డుకున్నారని ప్రశ్నించారు.

'స్వయం ఉపాధికి నైపుణ్యం పెంచుకోవాలి'

ప్రజాశక్తి-విజయపురం: సొంత ప్రాంతంలో స్వయం ఉపాధి పొందాలంటే తెలికపాటి నైపుణ్యం, శిక్షణ అవసరమని చెన్నైకి చెందిన స్కిల్ డెవలప్మెంట్ నిష్ణాతులు ఉదయశంకర్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని గంగమాంబాపురంలో యువతకు, మహిళలకు శిక్షణా సమావేశాన్ని హాస్పిటల్ అడ్మిన్ శ్రీధరబాబు నాయుడు అధ్వర్యంలో శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పరిసరాలలో ఎక్కువగా అందుబాటులో ఉండే ముడి సరుకు, వనరులను గుర్తించి వాటి ద్వారా ఆర్థికాభివృద్ధి పెంచుకోవడానికి అనుగుణంగా స్కిల్ పెంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రెండు, మూడు డిగ్రీలు చేసి గృహిణిగా, నిరుద్యోగ యువతగా తిరుగుతున్నారని, వారు శిక్షణ తీసుకుంటే ఖచ్చింగా ప్రయోజకులు అవుతారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వయం ఉపాధి కోసం పలు స్కీంలు అమలు చేస్తున్నదని, వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని, వ్యాపారం చేస్తూ పలువురికి ఉపాధి కల్పించాలని కోరారు. యువతకు, గృహిణిలకు ఏరంగంలో ఆసక్తి ఉందో గుర్తించి వారిని ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో వీ2సీ సౌందర్రాజన్, టీడీపీ నాయకులు బాలాజీనాయుడు తదితరులు పాల్గొన్నారు.



మెరిసిన క్రీడారత్నాలు

ప్రజాశక్తి-కుప్పం రూరల్: కుప్పం మండలం చందం పంచాయతీ కొత్తఇండ్లు గ్రామంలోని విద్యార్థులు క్రీడా రత్నాలుగా ఎదుగుతున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.మార్కొండ నాయుడు ఓ కార్యక్రమంలో కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం వికోటలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో సబ్ జూనియర్స్ బాల బాలికల షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్ రాష్ట్ర స్థాయి పోటీలు జరిగాయాన్నారు. ఈ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులలో 10వ తరగతి చదువుతున్న ఎస్.భానుతేజ, వి.శకుంతల, జయశ్రీలు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి బంగారు పతకాలతో పాటు మరిన్ని పతకాలను సాధించినట్లు తెలిపారు. అనంతరం క్రీడాకారులతో పాఠశాల వ్యాయమ దర్శకుడు ఎం.లోకనాథంను అభినందించారు.

